సింగిల్ పేరెంట్ — మధురస్మృతులు — రేఖ — సత్యానుబ్బారెడ్డి

అడల్ట్ ఓన్లీ

ఏవో కొంపలంటుకుపోతున్నట్టుగా కాలింగ్ బజర్ 'గుయ్యి, గుయ్యి' మంటూ ఆగకుండా మోగడంతో..చేస్తున్న పనా రెండంగల్లో వెళ్ళి డోర్ తీసింది ప్రియ.

ఎదురుగా పక్కింటి గోకుల్ లబడి ఉన్నాడు. మనిషి చాలా హడావిడిగా వచ్చినట్టున్నాడు. కొంచెం ఆయాస పడుతున్నాడు. నిలువెల్లా చెమటలు కక్కుతున్నాడు. అతన్ని ఆ స్థితిలో చూసిన ఆమెకి ఎంగారొచ్చింది, ఏం వార్త మోసుకొచ్చాడోనని!

''ఏవిటి గోకుల్! ఏవైంది?'' ఆందోళనగా డిగింది.

''ఏం కాలేదు. మీ మమ్మీ నన్నో మంచి ఇల్లు చూసి పెట్టమన్నారు. చూసొచ్చాను. అది చెబుదామనే ఇలా ఒచ్చాను'' ఆమె నెట్టుకుని చనువుగా లోపలికి వస్తూ చెప్పాడు.

అతనలా తనని నెట్టుకుంటూ రావడం ఆమె చాలా చిరాకు తెప్పించింది కానీ గోకుల్ చెప్పింది మామూలు విషయమే కనుక చిరాకుని పక్కకి పెట్టి రిలీఫ్‌గా నిట్టూర్చింది.

''కొంచెం కాఫీ ఇస్తారా!'' అక్కడే ఉన్న సోఫాలో కూర్చుంటూ చొరవగా అడిగాడు.

లోపలికి వెళ్ళి రెండు నిమిషాల్లో కాఫీ కలిపి తెచ్చి అతనికి ఇచ్చింది ప్రియ.

''మీరూ కూర్చోండి'' కాఫీ అందుకుంటూ అన్నాడు.

''పర్వాలేదు, చెప్పండి'' ప్రియ కూర్చోకుండానే అంది.

''బీచ్ రోడ్‌లో అనుపమ అపార్ట్‌మెంట్స్‌లో ఒక డబల్ బెడ్ రూం ఫ్లాట్ చూసి వచ్చాను. అది చాలా చాలా బావుంది. ఒక పక్క బెడ్ రూం కిటికీలోంచి చూస్తే చక్కగా నీలి నీలి సాగరం కనిపిస్తూ ఉంటుంది. మరో బెడ్‌రూం కిటికీ లోంచి చూస్తే ఎర్రెర్రని కొండలు కనిపిస్తాయి. హాల్లో కూర్చుంటే అటు కొండలూ, ఇటు సముద్రం రెండూ కనిపిస్తాయి. ఫ్లాట్ చాలా డీసెంట్‌గా వుంది. నాకయితే చాలా చాలా నచ్చేసింది'' చేతులు తిప్పుకుంటూ గోకుల్ చెబుతుంటే ప్రియకి చాలా కోపం వచ్చేసింది.

''అలాంటి ఇళ్ళుకీ, ఫ్లాట్స్‌కీ ఇక్కడ కొరతేం ఉంది? అయినా ఇల్లు నచ్చాల్సింది నీకూ నాకూ కాదు. మా మమ్మీ డాడీలకి'' కోపాన్ని లోలోపలే అణచుకుంటూ మర్యాదగా చెప్పింది.

''ఆఫ్‌కోర్స్...కానీ మీ మమ్మీ మిమ్మల్ని తీసుకెళ్ళి ఫ్లాట్ చూపించమనీ, మీకు నచ్చితే చాలనీ చెప్పారు'' చెప్పాడు.

''ఎప్పుడు?'' ఆశ్చర్యంగా అడిగింది.

''ఇందాక! ఇల్లు చూడగానే వెంటనే మీ అమ్మగారి ఆఫీస్‌కి ఫోన్ చేశాను. అప్పుడు చెప్పారీ మాట! మీరు త్వరగా బయల్దేరండి'' తొందర పెట్టాడు.

అతనితో ఒంటరిగా వెళ్ళడానికెందుకో ప్రియకి మనస్కరించలేదు. అందుకే అంది...

''నాకేం తెలుస్తుంది లెండి! మమ్మీ ఒచ్చి చూసుకుంటుంది...'' అని.

కానీ గోకుల్ వదల్లేదు.

''ఇప్పుడు కనుక ఇమ్మీడియట్‌గా మీరు ఆ ఇల్లు చూసి బ్రోకర్‌తో ఏదో ఒక మాట గట్టిగా చెప్పకపోతే అదికాస్తా మీ చెయ్యిజారి పోతుంది. మీ మమ్మీ డాడీలేమో రెండు రోజుల్లో పల ఈ ఫ్లాట్ వెకేట్ చెయ్యాలి కనుక అర్జంటుగా ఇల్లు చూడమని నాతో మరీ మరీ చెప్పారు. అసలే ఇక్కడ అనుకూలమైన ఇల్లు దొరకడం కష్టం. దొరక్క దొరక్క దొరికిన ఈ ఒక్కటీ కూడా ఒదులుకుంటే తర్వాత మీరే అవస్థలు పడాల్సి ఉంటుంది. ఆ తర్వాత మీ ఇష్టం!'' తాపీగా వివరించాడు.



గడుసుపిల్ల!

గన్నవరపు హేమంత

వింటున్న ప్రియకి అదీ నిజమే అనిపించింది. ఇక గత్యంతరం లేని పరిస్థితుల్లో అయిష్టంగానే అతన్తో ఫ్లాట్ చూడ్డానికి బయల్దేరింది. వెళ్ళేముందు తల్లికిగానీ తండ్రికిగానీ ఫోన్ చెయ్యాలనుకుంది. ఆలస్యం చెయ్యద్దని గోకుల్ హెచ్చరించడంతో ఆ పనిని వాయిదా వేసి హడావిడిగా అతని వెంట బయల్దేరింది.

అదే తను చేసిన పొరపాటని ఆ క్షణంలో ఆమెకు తెలీదు.

★★★

చుట్టూ నిర్మానుష్యం. ఓ పక్క కెరటాల్తో రగిసి పడుతున్న సముద్రం. మరో పక్క కొండలు!

వాటిమధ్య నల్లని రోడ్‌మీద సర్రున దూసుకుపోతోంది గోకుల్, ప్రియలు ఎక్కిన బైక్.

వెనక సీటుమీద కూర్చుని పరిసరాలు గమనిస్తున్న ప్రియకి ఎందుకో భయం వేసింది.

''ఇప్పుడు మనం ఎక్కడికి వెడుతున్నాం? అనుపమ అపార్ట్‌మెంట్స్ కేనా?'' ఇక ఉండబట్టలేక గోకుల్‌ని అడిగేసింది ప్రియ.

''తినబోతూ రుచడగడం దేనికి? స్పాట్‌కి వెళ్ళగానే బైక్ ఆపుతాగా! అప్పుడు తెలుస్తుంది'' నవ్వుతూ అన్నాడు గోకుల్.

అతని మాటలతో ప్రియలోని భయం మరో మెట్టు పైకి ఎక్కింది.

ఐదు నిమిషాల తర్వాత రోడ్‌కి కొంచెం దూరంలో ఉన్న కాలిబాట గుండా లోపలకి తీస్కెళ్ళి ఓ గుట్టవారగా బైక్‌ని ఆపాడు గోకుల్. ఆగిందే ఆలస్యంగా గబుక్కున బండి దిగి ఖంగారుగా చుట్టూ చూసింది ప్రియ.

ఆమె కళ్ళకి నరమానవుడే కాదు.. కనీసం గాల్లో ఎగిరే పిట్ట కూడా కనిపించలేదక్కడ.

''ఏవిటి ఇక్కడికి తీసుకొచ్చారు. మీరు చూపించబోయే ఫ్లాట్ అనుపమ అపార్ట్‌మెంట్స్‌లో ఉందా? లేక అదృశ్య అపార్ట్‌మెంట్స్‌లో ఉందా?'' భయాన్ని అదిమిపెట్టి బలవంతాన నవ్వుని తెచ్చిపెట్టుకుంటూ అడిగింది.

''అదేం కాదు లెండి. ముందుగా మీతో కొంచెం మాట్లాడాలి. అందుకే ఇక్కడికి తీసుకొచ్చాను'' బైక్‌ని ఓ వారగా పార్క్ చేసి ఆమెకి దగ్గరగా వస్తూ చెప్పాడు.

''మాట్లాడాలా? ఏం మాట్లాడాలి?'' నివ్వెరబోతూ అడిగింది.

''చాలా చాలా మాట్లాడాలి. నా మనసులో ఉన్న విషయాలన్నీ మీతో చెప్పాలి. అక్కడ కూర్చుని మాట్లాడుకుందాం రండి!'' ఓ పక్కకి దారి తీస్తూ అన్నాడు.

మొదట 'నేను రాను' అందామనుకుంది. కానీ పరిస్థితులు తనకి అనుకూలంగా లేవన్న విషయం గుర్తొచ్చి ఆగిపోయింది. మౌనంగా అతని వెంట నడిచి గోకుల్ చూపించిన చోట కూర్చుంది.

''మీరు చాలా అందంగా ఉంటారు. మీరంటే నాకు చాలా ఇష్టం. అందుకే...ఐ లవ్ యూ!'' ఆమె కూర్చున్న వెంటనే ఎటువంటి వివరణలూ ఉపోద్ఘాతాలూ లేకుండా సూటిగా విషయం చెప్పేశాడు గోకుల్.

వింటున్న ప్రియ అదిరిపడింది.

ఫ్లాట్ చూపిస్తానని చెప్పి అర్జంటుగా ఎవరూ లేని చోటుకి తీసుకొచ్చి, తీరిగ్గా ప్రేమ పాఠాలు వల్లిస్తున్న అతన్ని చెప్పు తీసుకుని ఎడాపెడా వాయించెయ్యాలనిపించిందామెకి.

కానీ..ఎవరూ లేని ఏకాంతంలో అతనితో తగవుపడడం తనకే మంచిది కాదనిపించడంతో బలవంతాన తనని తాను కంట్రోల్ చేసుకుంది. లేని చిర్నవ్వు తెచ్చిపెట్టుకుని చిన్నగా నవ్వింది.

''అలాగా! మీ మనసులో ఇలాంటి అభిప్రాయం ఉందని నేనసలు ఊహించనే లేదు. పక్క ఫ్లాట్‌లోనేగా ఉంటున్నారు. మరి ఈ విషయాన్ని ఇంతకాలం ఎందుకు దాచారు?'' అమాయకత్వం నటించింది.

''అవకాశం రాకపోవడం వల్ల చెప్పలేదు. ఇప్పుడు అవకాశం సృష్టించుకున్నాను. నిన్ను బయటికి తెచ్చాను. మనసులోని మాటని బయట పెట్టాను. ఎలాగైతేనేం? ఇప్పటికయినా చెప్పానా! లేదా?'' హీరోలా ఫోజు కొడుతూ, తనలా చెప్పడమే ఆమెకో వరమన్నట్టూ.. అన్నాడు.

''ఇంతకీ నీ అభిప్రాయం ఏవిటి?'' హఠాత్తుగా అడిగాడు.

''మీరింత సడన్‌గా 'ఐ లవ్ యూ' చెప్పడం... ఓ ఆడపిల్లగా నాకెంతో సిగ్గేస్తోంది. అంచేత కొంచెం ఆలోచించుకుని చెప్తాను..'' సిగ్గు తెచ్చి పెట్టుకుంటూ చెప్పి అందంగా నవ్వేసింది.

ఆమె నవ్వు చూసి అతను రిలీఫ్‌గా నిట్టూర్చాడు.

''నీ ఇష్టం! ఎన్నాళ్ళయినా ఆలోచించు. కానీ నాకు మాత్రం నువ్వు ఐ లవ్ యూ చెప్పి తీరాల్సిందే!'' నవ్వుతూ అన్నాడతను.

'ఎలా శాసిస్తున్నాడో!..శాడిస్ట్ రాస్కెల్!' మనసులోనే తిట్టుకుంది.

''చెప్పాల్సింది చెప్పేశారుగా..ఇక వెడదామా!'' కూర్చున్న చోటు నుంచి పైకి లేస్తూ అంది.

జవాబు చెప్పకుండా పైకి లేచాడతను. ఉన్న చోటనే నిలబడి చుట్టూ చూశాడు.

అతనలా ఎందుకు చూస్తున్నాడో అర్థం కాక తనూ దిక్కులు చూసింది ప్రియ.

చుట్టుపక్కల ఎవరూ లేరని నిర్ధారించుకున్న తర్వాత గట్టిగా ఊపిరి పీల్చుకుని అడుగు ముందుకేశాడు గోకుల్. ఎదురుగా నుంచున్న ప్రియ నడుముని చేత్తో చుట్టేసి చటుక్కున ఆమెని దగ్గరకి లాక్కుని గబుక్కున కౌగిట్లో బంధించాడు.

ఊహించని ఆ హఠాత్పరిణామానికి ప్రియ బిత్తరపోయింది.

ఇష్టం లేని మగాడి స్పర్శ అణువణువునా కంపరం కలిగిస్తూంటే అతని బలిష్టమైన కౌగిట్లోంచి బయట పడడానికి బలమంతా ఉపయోగించిందామె. కానీ ప్రియ ప్రయత్నం అణువంతయినా ఫలించలేదు.

''ఏయ్! ఏవిటిది? ఒదులు..'' కీచుగా అరిచింది.

ఆమె మాటల్ని గోకుల్ పట్టించుకోలేదు. నాజూగ్గా ఉన్న ప్రియని అమాంతం చేతుల మీదకి ఎత్తుకుని ముందుకి అడుగు లేయడం ప్రారంభించాడు.

అసలు అతను మాయమాటలు చెప్పి తనని ఇక్కడికి తీసుకొచ్చింది మనసులోని మాటని చెప్పడం కోసం కాదు. మనసులో

'శారా' – ఇదో సెక్స్ రోగం

ప్రస్తుతం మనం ఎయిడ్స్ అంటే వణికిపోతుంటే లేటెస్ట్‌గా మరో టైప్ సెక్స్ రోగాన్ని సైంటిస్టులు కనుక్కున్నారు. ఈ సెక్స్ రోగం పేరు శారా. వైద్య పరిభాషలో చెప్పాలంటే శారా అంటే సెక్సువల్లీ ఎక్వయిర్డ్ రియాక్టివ్ ఆర్థరైటిస్. ఇంగ్లాండ్‌లోని సాకర్ ఆటగాళ్ళలో కొంతమంది ఈ రోగంతో బాధపడుతున్నారు. ఈ శారా రోగం ఆటగాళ్ళలో, జల్సారాయుళ్లలో ఎక్కువగా కన్పిస్తూవుంది. ఈ శారా కారణంగా ముందు రోగి మోకాళ్ళు దెబ్బతిని నడవడమే కష్టమైపోతుంది. ఇది ఓ విచిత్రమైన సెక్సువల్ బాక్టీరియా కారణంగా సంభవిస్తుంది. ఇప్పుడిప్పుడే ఈ శారా సెక్స్ రోగం తాలూకు రోగులు ఇండియాలో కూడా కన్పిస్తున్నారు. మోకాళ్ళు నొప్పిగా అన్పిస్తే వెంటనే డాక్టర్ని కలవటం మంచిదని సెక్సాలజిస్టులు హెచ్చరిస్తున్నారు.

–ఆదెళ్ల

ఉన్న కోరికని తీర్చుకోవటం కోసం అన్న వి యం ఆమెకి అర్థమైంది. గుండె గుబగుబలాడింది.

బలిష్టమైన అతన్ని నాజూగ్గా జాజి మొ ా ఉన్న తను ఎదిరించడం- అతని బారి నుంచి బయటపడడం అసా ్యం అని ఆమెకి తెలుసు. అందుకే అతన్ని ప్రతిఘటించడం మానేసి ెంగా ఆలోచించసాగింది.

క్షణాల్లో ఆమె ఆలోచనకి ఓ రూపం వ ంది. తను 'క్షేమం'గా బయట పడడానికోదారి కనిపించింది. వెనువెంటనే నసులో రూపుదిద్దుకున్న ఆలో చనని ఆచరణలోకి తెచ్చింది.

గోకుల్ చేతుల్లో ఉన్న ప్రియ గింజుకో ం మానేసి లేతీవెల్లాంటి తన చేతుల్ని తీసి అతడి మెడచుట్టూ పెనవేసింద క్షణాల్లో ఆమెలో వచ్చిన మార్పుకి అతను చిన్నగా నవ్వుకున్నాడు.

''ఇలాంటి విషయాల్లో ఆడదాని బెట్టు ర నిమిషం! ఆ తర్వాత అంతా మామూలే!'' ఆమెని కిందకి దించుతూ అ ్నాడు.

జవాబుగా చిన్నగా నవ్వింది ఆమె.

''నాకు మీ ఆడాళ్ళ గురించి బాగా తెల ు. మొదట కాదన్నా తర్వాత వాళ్ళంతట వాళ్లే నా కౌగిట్లో వాలిపోతారు. లుసా!'' ఆమెని ఇసుకలోకి పడ దోసి మీదకి వాలుతూ అన్నాడు.

అతను తోసిన తోపుకి ఇసుకలో వెల్లకి పడింది ఆమె. మీదకి ఒరిగిన అతన్ని చూసి ''ఏడిశావ్!'' అంది రక్కున.

ఆ మాటకి ఉలిక్కిపడి అనుమానంగా ెమె ముఖంలోకి చూశాడతను. క్షణంలో ఫీలింగ్స్ మార్చింది ప్రియ.

''అసలు నీకు బుద్ధిలేదు'' అతని ఛాతీ ద సున్నాలు చుడుతూ గోముగా అంది.

ఆ మాటకి ఒక్క నిమిషం ఆగాడతను. ఇప్పుడేవైందని?'' అడిగాడు.

''నేను ఏడు మల్లెల ఎత్తు ఆడపిల్లని. ఇ మన మొదటి కలయిక. ఇలాంటి సందర్భాన్ని చక్కగా ఏ హోటల్‌లోనో సెల ్ట్ చేసుకోవాలిగానీ ఇలా కొండల మీదా గుట్టల్లోనూ ఏవిటి?'' విసు అంది.

ఆ మాటలకి పెద్దగా నవ్వాడతను. ''క ాతురాణం నసుఖం! నసౌఖ్యం!'' పాత నానుడిని కాస్త మార్చి క గా చెప్పాడు.

''కర్రెక్టే కానీ..నాకిక్కడ ఎంత మాత్రం చ్చలేదు. కావాలంటే రూం బిల్ నేనే పే చేస్తాను. నువ్వు మాత్రం ఈ పనిని టికి హోటల్ రూంలోకి మార్చితే బావుంటుంది. ఏవంటావ్?'' అత కళ్ళలోకి చూస్తూ సూటిగా అడిగింది.

ఆ మాట అతనికి ఎక్కడ తగలాలో అ డే తగిలింది. ఆమె తనని డబ్బు ఖర్చు చెయ్యలేని వాడిగా జమ కట్టినందుక తనికి రోషం ముంచుకొచ్చింది. వెంటనే పైకి లేచాడు. ఆమె కూడా లేచింది. ద్దరూ బైక్ దగ్గరకి వచ్చారు.

అతను బైక్ స్టార్ట్ చేశాకా ఆమె ఎక్కి కూర్చుంది.

పావుగంటలో బైక్ సిటీలోకి ఎంట రయింది. జన సమ్మర్దంలోకి వచ్చాకా అప్పుడు పోయిన ప్రాణం తిరిగి వచ్చిన ట్టయింది ప్రియకి. కానీ ఆ ఆనందం ఎంతో సేపు కాదన్నట్టుగా అతడు అన్నాడు. ''హోటల్ రూం పని ఎప్ప టికో ఎందుకు? ఆ పని కూడా ఇప్పుడే కానిచ్చేద్దాం'' అని.

ప్రియ గొంతులో పచ్చి వెల క్కాయ పడింది. ''ఏం చెయ్యాలా!'' అని ఆలోచిస్తుండగా..అప్పుడు ఫ్లాష్‌లా వచ్చింది మరో ఐడియా!

''నీ ముచ్చట నేనెందుక్కాదంటాను? అలాగే కానీ..అయితే ఓ చిన్న రిక్వెస్ట్..'' అతని వీపు మీదకి వాలిపోయి గోకుల్ చెవిలో గుసగుసలాడింది ప్రియ.

''ఏవిటి?'' అడిగాడతను.

''నీలాంటి అందగాడి పొందులో..తల్లో పువ్వుల్లేకపోతే బావుండదు. నాకు కాసిని పూలుకొని పెట్టు..అలాగే ఓ కేజీ విడి పూలు పుచ్చుకో! మంచం మీద చల్లుకుందాం'' సజెస్ట్ చేసింది.

అతను కాదనలేదు.

ఓ మంచి సెంటర్‌లో..జనంతో రద్దీగా ఉన్న చోటు చూసి అక్కడున్న పూల దుకాణం దగ్గర బైక్ ఆపించి కిందకి దిగింది ప్రియ. దిగీ దిగగానే పూల దుకాణం వైపు కాకుండా తిన్నగా ఆటోస్టాండ్ వైపు కదిలింది.

''ఆగు'' ఆమె కదలికల్ని గమనించి పిల్చాడతను.

ప్రియ ఆగిపోయింది.

''అటెక్కడికి?'' అడిగాడు.

''ఇంటికి'' ధైర్యంగా చెప్పిందామె.

అతని భృకుటి ముడివడింది.

''వేళాకోళమా?'' ప్రశ్నించాడు.

ఇంతా చెప్పి, ఇప్పుడు తీరా హోటల్ దగ్గరగా వచ్చేశాకా, తనతో రూమ్‌కి రాకుండా, 'ఇంటికి' అంటున్న ఆమె మాటలు అతనికి జోక్‌గానే అనిపిం చాయి మరి!

''జోక్ కాదు. నిజమే. నేను ఇంటికి వెడుతున్నాను'' సీరియస్‌గా చెప్పి ముందుకు కదలబోయిందామె.

అతనికీసారి 'నిజం' అర్థమైంది. ప్రియ తనతో అబద్ధాలు చెప్పినందుకు అతనికి నిజంగానే కోపం వచ్చింది. ఆ కోపంలోనే బైక్ దిగి విసవిసా వెళ్ళి కసిగా ఆమె జబ్బు పట్టుకుని ఆపాడు.

ఆ కళ్ళలో, ఆ పట్టులో, ఎలా అయినా ప్రియని హోటల్‌కి తీసుకెళ్ళాల న్నంత పంతం!

ఇక సహించలేకపోయింది ప్రియ.

కాలికున్న చెప్పుతీసి బలాన్నంతా చేతుల్లోకి తెచ్చుకుని ఎడాపెడా గోకుల్‌ని వాయించేసింది ప్రియ. ఆ హడావిడికి అక్కడ చాలామంది పోగయ్యారు.

''ఏవిటి? ఏం జరిగింది? ఎందుక్కొడుతున్నావతన్ని?'' ప్రశ్న మీద ప్రశ్నగా ఎవరెవరో అడుగుతున్నారు.

''ఎందుకా? వీడికి ఒళ్ళు కొవ్వెక్కింది. అది దించడానికే కొడుతున్నాను. వీడు నాకు రెంట్‌కి ఫ్లాట్ చూపిస్తాను రమ్మని చెప్పి, తీరా కూడా వచ్చాకా హోటల్ రూంకి రమ్మని బలవంతం చేస్తున్నాడు. రాను అన్నందుకు చెయ్యి పట్టి లాక్కెళ్ళడానికి చూస్తున్నాడు. ఆడదంటే ఇంత అలుసున్న ఇలాంటి వాళ్ళకి సరైన సమాధానం చెప్పాలని చెప్పుతో సత్కరిస్తున్నాను'' ఆవేశంగా చెప్పింది ప్రియ.

అక్కడ చేరిన వాళ్ళకి 'విషయం' అర్థమైంది. దాంతో మరో నలుగురు తమ చేతులకి పని చెప్పారు. గోకుల్ ఒళ్ళు వాళ్ళ చేతుల్లో హూనం అవు తూంటే..''తిక్క తిన్నగా కుదిరింది. రాస్కెల్‌కి'' అనుకుంటూ గుంపు లోంచి ఇవతలపడి ఇంటి ముఖం పట్టింది ప్రియ! ★